# పెన్ పవర్
## తెలంగాణ రౌండప్

మంగళవారం | 17 జూన్ 2025 | పేజీలు 8



డి.పోచంపల్లి వ్యవసాయ భూమిలో భారీ అక్రమ షెడ్డు నిర్మాణ దశలో.. ఇలా..


షెడ్డు పూర్తయిన తర్వాత ప్రస్తుతం ఇలా..

# "యధావిధిగా" షెడ్ల నిర్మాణం..!
# "అదేవిధంగా" అధికారులు..!!

## అధికారుల తీరుమారదు..! అక్రమ షెడ్ల నిర్మాణాలు ఆగవు..

అక్రమ షెడ్ల "రాంబాబుకు" అధికారుల అండా దండలు భారీగానే లభిస్తుందని స్పష్టమవుతుంది.. టౌన్‌ప్లానింగ్ అధికారి సౌజన్యంతో భారీ అక్రమ షెడ్లు వెలుస్తున్నాయి..! మరో వైపు మున్సిపల్ కమిషనర్ కూడా అధికార పార్టీకి చెందిన ఓ నాయకుడి సిఫార్సులకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి.. రాంబాబు అక్రమ షెడ్లకు ఓ మాజీ కౌన్సిలర్ సిఫార్సులతో పాటు, పలువురు అధికారపార్టీ, విపక్షాల నేతలు ఫోన్‌లు చేస్తున్నట్లు సమాచారం.. బౌరంపేట్ లహరి గ్రీన్‌పార్క్ రోడ్డులోని నారాయణ పాఠశాల నిర్వహిస్తున్న అక్రమ భవనానికి కూడా, అదే కాంగ్రెస్ నేత సిఫార్సులతో మున్సిపల్ కమిషనర్ చర్యలు తీసుకోవడం లేదని ఆరోపణలు.. పత్రికల్లో వార్తలు వచ్చినా టిపిఎస్ సంజునా దృష్టికి తీసుకెళ్ళినా పట్టించుకోకపోవడంపై అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.. మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, జూన్ 15:

- గండిమైసమ్మలో శరవేగంగా రాంబాబు అక్రమ షెడ్డు నిర్మాణ పనులు..
- ప్రారంభంలోనే టౌన్‌ప్లానింగ్ అధికారుల కూల్చివేతలతో బేరం..?
- బహిరంగంగానే నిర్మాణం.. అటువైపు కన్నెత్తి చూడని మున్సిపల్ అధికారులు..!
- వ్యవసాయ భూమిలో మరో భారీ అక్రమ షెడ్డు నిర్మాణం..
- టౌన్‌ప్లానింగ్ అధికారి దృష్టికి తీసుకెళ్ళినా చర్యలు శూన్యం..
- మున్సిపల్ కమిషనర్‌కి, టౌన్‌ప్లానింగ్ అధికారికి సమాచారం చేరవేసినా సైలెంట్..
- అక్రమ షెడ్ల "రాంబాబు"కు..! "అనుమతులు లేకపోయినా..! అధికారుల సహకారం..
- ధనార్జనే ధ్యేయంగా దుండిగల్ మున్సిపల్ అధికారుల విధులకు నిదర్శనం ఈషెడ్డు..
- ఓమాజీ కౌన్సిలర్‌తో పాటు పలువురు అధికార, విపక్ష నేతలతో సిఫార్సులు..
- అక్రమ షెడ్ల రాంబాబు గతంలోనే రింగ్‌రోడ్డు వద్ద అనుమతుల్లేని భారీషెడ్ల నిర్మాణాలు..
- అప్పుడు కూడా ప్రారంభంలో చర్యలు తీసుకున్న టౌన్‌ప్లానింగ్, ఆతర్వాత బేరం..

- అక్రమార్కులు "తగ్గేదే లే" అంటూ అధికారులకు సవాల్..
- నేతల సిఫార్సుల ఫోన్ కాల్స్‌తో..! మున్సిపల్ అధికారులు సైలెంట్..
- దుండిగల్ మున్సిపాలిటీలో ముడుపులు ముట్టాయా..? చర్యలు గోవిందా..!
- గాయత్రినగర్ సమీపంలో సురక్షా వెంచర్ ఎదురుగా మరో భారీషెడ్డు నిర్మాణం..
- సుమారు 1200 గజాల స్థలంలో అక్రమ భారీషెడ్డు నిర్మాణం..

-2లో


కూల్చివేతల అనంతరం.. శరవేగంగా "రాంబాబు" అక్రమ షెడ్డు నిర్మాణం..


కూల్చివేతలతో అధికారులతో బలపడిన సంబంధం.. షెడ్లకు రేకులు వేస్తున్న దృశ్యం..

## బౌరంపేట్ సర్వే నెం.166 కబ్జాపై..
# ప్రజావాణిలో ఫిర్యాదు..

### ప్రభుత్వ భూముల కబ్జాలపై చర్యలు తీసుకోవాలని ఆకుల సతీష్ డిమాండ్..

- దుండిగల్ రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ, మొక్కుబడి చర్యలు..
- ంవెన్యూ అధికారులు అక్రమార్కులకు సహకరించే ధోరణితో చర్యల జాప్యం..
- హైకోర్టు నుండి కబ్జాదారులకు అనుకూలంగా ఆర్డర్ వచ్చేవరకు రెవెన్యూ కాలయాపన..
- వెంటనే చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ మను చౌదరికి ఆకుల సతీష్ ఫిర్యాదు..
- బాచుపల్లి సర్వే నెం.283 పత్తికుంట చెరువు కబ్జాపై ప్రజావాణిలో ఫిర్యాదు..



-5 లో

## అర్జీల పరిష్కారంలో..
# ప్రజలకు నమ్మకం కలిగించాలి..

ప్రజావాణి ఫిర్యాదులపై మేడ్చల్ మల్కాజిగిరి కలెక్టర్ మను చౌదరి..

- అదనపు కలెక్టర్‌లతో కలిసి కలెక్టర్ మను చౌదరి ప్రజావాణి దరఖాస్తుల స్వీకరణ..
- సోమవారం 86 దరఖాస్తులు స్వీకరించిన అధికారులు..
- స్వీకరించిన అర్జీలని సత్వరమే పరిష్కరించి, ప్రజలకు ప్రజావాణిపై నమ్మకం కలిగించాలి..



-6 లో

# "యధావిధిగా" షెడ్ల నిర్మాణం..! "అదేవిధంగా" అధికారులు..!!



రాంబాబు షెడ్డును బేస్మెంట్ దశలోనే మున్సిపల్ అధికారుల కూల్చివేత..



రాంబాబు పలుకుబడితో అధికారులను మేనేజ్ చేసి, వెంటనే మళ్ళీ పనులు ప్రారంభంలో..



పెన్ పవర్ తెలంగాణ రౌండప్

అక్రమ షెడ్ల "రాంబాబు" కు..! "అనుమతులు" అవసరం లేదట..!!

అధికారుల 'అండ'..! ప్రజాప్రతినిధుల 'పెన్' ఉంటే చాలట..!



2 తెలంగాణ రౌండప్ TELANGANA ROUNDUP పెన్ పవర్ 3 మంగళవారం, జూన్ 2025

అక్రమ షెడ్ల "రాంబాబు"కు..! "అనుమతులు" అవసరం లేదట..!!

దుండిగల్ మున్సిపాలిటీపై అవినీతి నిరోదక శాఖ దృష్టి సారిస్తే, అవినీతి జలగలు బయటపడే అవకాశాలు మెండుగా ఉన్నాయి.. పాలకుల నిర్లక్ష్యమో లేక, అధికారుల బరితెగింపో తెలియదు కానీ.. ప్రతి కట్టడం అక్రమమే..! అనుమతులు తీసుకున్నది, తీసుకోనిది ఏదైనా అక్రమమే.. ఏ మాత్రం సెట్‌బ్యాకులు లేకుండా, అక్రమ సెల్లార్‌లు, అదనపు అంతస్తులు, రెసిడెన్షియల్ 2, 3 పర్మిషన్‌లతో ఒకటే కమర్షియల్ కాంప్లెక్స్‌లు నిర్మించి ప్రమాదకర కట్టడాలుగా రూపుదిద్దు కుంటున్నాయి.. ఇదంతా మున్సిపల్ అధికారుల కనుసన్నల్లోనే జరగడం గమనార్హం.. అటు హెచ్‌ఎండిఏ అనుమతులు ఇవ్వాల్సినవి కూడా సింగిల్ విండో పేరుతో మున్సిపాలిటీలకు బాధ్యత అప్పగించి తప్పుడు అధికారులకు మరింత అక్రమ ఆదాయాన్ని ప్రభుత్వమే సమకూర్చుతుందని విమర్శలు వస్తున్నాయి.. ఒక్క రాంబాబు మాత్రమే కాదు బౌరంపేట్‌లో ఓ వ్యక్తి ఎకరంన్నర వ్యవసాయ భూమిలో 4 అక్రమ షెడ్లను నిర్మిస్తే రెండు సార్లుకూల్చేసిన మున్సిపల్ 3వ సారికి అధికార పార్టీ నేత సిఫార్సుల పేరిట వదిలేశారు నేటికీ చర్యలు లేవు..

## డి.పోచంపల్లి వ్యవసాయ భూమిలో భారీ షెడ్డు నిర్మాణం..

దుండిగల్ మున్సిపల్ కార్యాలయానికి కూతవేటు దూరంలోనే, అధికార పార్టీకి చెందిన ఓ సీనియర్ నాయకుని వ్యవసాయ భూమిలో,మరో భారీ షెడ్డు నిర్మాణం చేపడుతున్నా చర్యలు శూన్యం.. పలుమార్లు మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్ నాయక్, టౌన్‌ప్లానింగ్ టిపిఎస్ సంజునా దృష్టికి తీసుకెళ్ళినా నేటికీ చర్యల్లేవు.. అక్రమ షెడ్ల ప్రోత్సాహంలో దుండిగల్ మున్సిపల్ అధికారులకు కొత్తేమి కాదని..! మున్సిపల్ ఏర్పాటు నుండి 6-7 ఏళ్ళలో వందలాది అక్రమ షెడ్లు వెలిశాయని, ఎప్పుడూ చర్యలు తీసుకున్న దాఖలాలు లేవని స్థానికులు ఆరోపిస్తున్నారు..

## కమిషనర్-టిపిఎస్ సౌజన్యంతో "రాంబాబు" అక్రమ షెడ్డు నిర్మాణం..

దుండిగల్ మున్సిపల్ గండిమైసమ్మ చౌరస్తా నుండి నర్సాపూర్ వెళ్ళే హైవే పక్కనే సుమారు రెండు ఎకరాల స్థలంలో..! ఎలాంటి పర్మిషన్ తీసుకోకుండా నిర్మిస్తున్న అక్రమ షెడ్లకు కమిషనర్ అండ్ టిపిఎస్ అండ దండలు ఉన్నట్లు స్పష్టమవుతుంది.. పుట్టింగ్‌లు, బేస్మెంట్, ప్రహరీగోడలు నిర్మిస్తుండగానే..! కూల్చివేసిన దుండిగల్ మున్సిపల్ అధికారులు.. యధావిధిగా షెడ్డు పనులు చేపడుతుంటే చోద్యం చూస్తున్నారు.. అధికారుల కమిట్‌మెంట్ లేకుండా సాధ్యమేనా..! లోకల్‌బాడీ అదనపు కలెక్టర్ చెప్పాలి.. ప్రభుత్వ ఖజానాకు గండి కొట్టే అధికారులు, టిజి-బిపాస్ చట్టాలు దేనికోసం, ఎవరని ఉద్ధరించడానికి..?

- మొదటి పేజీ తరువాయి

దుండిగల్ మున్సిపాలిటీ ఏర్పాటు పరిపాలనా సౌలభ్యం కోసమే అయినా..! ప్రస్తుతం అధికారుల సౌలభ్యం కోసం భాగానే వృద్ధి చెందినదని చెప్పాలి.. మరోవైపు అక్రమ కట్టడాల విషయంలో చర్యలకు తావులేని మున్సిపాలిటీగా దుండిగల్ మున్సిపల్ రికార్డు సొంతం చేసుకుందని చెప్పాలి.. అధికారులు కూడా, అక్రమ నిర్మాణాల జోలికి వెళ్లకూడదనే దృఢ నిశ్చయంతో విధులు నిర్వర్తిస్తున్నారు.. ఈ వ్యవహారం అంతా మేడ్చల్ జిల్లా లోకల్‌బాడీ అదనపు కలెక్టర్‌కి తెలిసే జరుగుతున్నాయా..? అనే ఆరోపణలు లేకపోలేదు..! జవాబుదారీగా ఉండాల్సిన, టౌన్‌ప్లానింగ్ అధికారి సంజున వివరణ కోసం ఫోన్‌లు చేసినా స్పందించరు.. మేడమ్ సంజునాకు ప్రభుత్వ పెద్దల పలుకుబడి ఉందని సమాచారం.. అందుకే అక్రమ నిర్మాణాలను ప్రోత్సాహించడంలో తిరుగులేని టౌన్‌ప్లానింగ్ అధికారిగా చెప్పవచ్చు.. ప్రభుత్వ ఖజానాకు అధికారులే అడ్డు పడుతున్నట్లు ఈ అక్రమ కట్టడాలతో తేటతెల్లం చేస్తోంది.. మరోవైపు ప్రమాదాలు సంభవిస్తే తప్పించుకోలేని విధంగా..! ప్రజలకు హానీ తలపెట్టే అక్రమ ప్రమాదకర నిర్మాణాలకే అధికారులు అధిక ప్రాధాన్యత ఇవ్వడం గమనార్హం.. మున్సిపల్ పరిధిలో ఏ నిర్మాణాన్ని చూసినా, అధికారుల అవినీతికి అద్దం పడుతుంది.. హెచ్‌ఎండిఏ కూడా జోక్యం చేసుకోక పోవడం పలు అనుమానాలకు తావిస్తోంది..

జయశంకర్ అగ్రికల్చర్ యూనివర్శిటీలో రైతునేస్తం..




# తొమ్మిది రోజుల్లో..
# రూ.9 వేలకోట్లు రైతుభరోసా

## రైతులకు భరోసా ఇచ్చిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి..

రైతునేస్తం కార్యక్రమం నుండి వీడియో కాన్ఫరెన్స్ దృశ్యం..



- రైతునేస్తం వేదిక నుంచి ఆన్‌లైన్ మీటనొక్కిన సీఎం, రైతుల ఖాతాల్లో నిధుల జమ..
- జయశంకర్ అగ్రికల్చర్ యూనివర్శిటీలో "రైతునేస్తం" కార్యక్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి..
- వివిధ రైతు వేదికల్లోని రైతులతో వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న సీఎం రేవంత్‌రెడ్డి..
- 1034 రైతు వేదికలకు వీడియో కాన్ఫరెన్స్ సదుపాయాన్ని ప్రారంభించిన సీఎం..
- మొత్తం 1600 రైతు వేదికలకు, ప్రభుత్వం వీడియో కాన్ఫరెన్స్ సదుపాయం కల్పించింది.
- కార్యక్రమానికి సీఎం వెంట హాజరైన ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క..
- మంత్రులు, ప్రభుత్వ సలహాదారులు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు..
- మేడ్చల్ జిల్లా కలెక్టర్ మను చౌదరి మూడు చింతలపల్లి రైతు వేదిక నుంచి పాల్గొన్నారు..
- రైతు ఆశీర్వాదం లేకపోతే ఎవరూ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయలేరు..

మూడు చింతలపల్లి రైతు వేదికకు హాజరైన మేడ్చల్ జిల్లా కలెక్టర్ మను చౌదరి..





**మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, జూన్ 16:** ప్రొఫెసర్ జయశంకర్ అగ్రికల్చర్ యూనివర్సిటీ లో రైతు నేస్తం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సీఎం రేవంత్‌రెడ్డి హాజరయ్యారు.. ఆయన వెంట ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, మంత్రులు, ప్రభుత్వ సలహాదారులు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ఉన్నతాధికారులు హాజరయ్యారు.. తెలంగాణ వ్యాప్తంగా జిల్లాల రైతు వేదికల నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతులు పాల్గొన్నారు.. యూనివర్శిటీలో ఏర్పాటు చేసిన రైతునేస్తం కార్యక్రమంలో 1034 రైతు వేదికలకు వీడియో కాన్ఫరెన్స్ సదుపాయాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు.. వీటితో కలిపి ఇప్పటి వరకు 1600 రైతు వేదికల్లో వీడియో కాన్ఫరెన్స్ సదుపాయం ప్రభుత్వం కల్పించిందన్నారు.. రైతు భరోసా నిధులను విడుదల చేసిన ప్రభుత్వం రైతునేస్తం వేదిక నుంచి ఆన్‌లైన్‌లో సీఎం మీటనొక్కి రైతుల బ్యాంకు ఖాతాల్లో నిధులను జమ చేశారు.. 9 రోజుల్లో 9 వేల కోట్లు రైతు భరోసా జమ చేస్తామని ముఖ్యమంత్రి రైతులకు భరోసా ఇచ్చారు..

- మిగతా 4లో...

రైతు భరోసాను రైతుల ఖాతాలో జమ చేయడానికి మీటనొక్కుతున్న ముఖ్యమంత్రి..



# తొమ్మిది రోజుల్లో.. రూ.9 వేలకోట్లు రైతుభరోసా..



వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొని, రైతులతో కార్యక్రమాన్ని తిలకిస్తున్న కలెక్టర్ మను చౌదరి..



రైతులతో వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ మను..

## రైతు ఆశీర్వాదం లేకపోతే పార్టీలకు మనుగడ లేదు:సీఎం..

ఎమ్మెల్యేగా గెలవాలన్నా, పార్లమెంటుకు వెళ్లాలన్నా, ముఖ్యమంత్రి అవ్వాలన్నా రైతు ఆశీర్వాదం లేకపోతే ఎవరూ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయలేరని సీఎం అన్నారు..

గత ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను దిగజార్చి అప్పగించారని విమర్శించారు.. అద్దాల మేడలు కట్టి, రంగుల గోడలు చూపించారని సీఎం రేవంత్‌రెడ్డి ఎద్దేవా చేశారు.. ఫీజు రీయింబర్స్ మెంట్, రైతు రుణమాఫీ చేయలేని పరిస్థితికి తీసుకొచ్చారు.. వరి పండించిన రైతుకు ఉరే శరణ్యమని నాటి ప్రభుత్వం అయితే..! వరి ధాన్యం వేయండి చివరి గింజ వరకు కొనే బాధ్యత తమదేనని చెప్పిన ప్రభుత్వం మా ప్రజా ప్రభుత్వం అంటూ ముఖ్య మంత్రి పేర్కొన్నారు..

## ఏడాదిలో 60 వేల ఉద్యోగాలు భర్తీ..

ఈ ప్రజా ప్రభుత్వంలో ప్రజలకు స్వేచ్ఛను కల్పించామని, ఏడాదిలో 60 వేల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేసిన ప్రభుత్వం, దేశంలో ఎక్కడా లేదని రేవంత్‌రెడ్డి అన్నారు.. మీ భవిష్యత్ బాగుంటేనే మాకు ఆనందమన్నారు. ఆ దిశగా మిమ్మల్ని తీర్చిదిద్దడమే మా కర్తవ్యమని తెలిపారు.. రైతులకు సోలార్ పంపుసెట్లతో ప్రయోజనం, వాణిజ్య పంటలు, ఇతర పంటలపై కలెక్టర్‌లు అవగాహన కల్పించేలా చర్యలు తీసుకోవాలని సీఎస్‌ను ఆయన ఆదేశించారు. రైతులు పంటలు వేయాలని, భూమి రైతుకు ఆత్మగౌరవమని, రైతులకు ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు.. ఎవరు ఎన్ని ధర్నాలు చేసినా, బట్టలు చించుకున్నా పదేళ్లు మన ప్రభుత్వమే ఉంటుందని ధీమా వ్యక్తం చేశారు.. రైతునేస్తం వీడియో కాన్ఫరెన్సులో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి, మూడు చింతలపల్లిలోని రైతు వేదిక నుండి పాల్గొన్నారు.. జిల్లా కలెక్టర్‌తో జిల్లా అగ్రికల్చర్ మార్కెట్ కమిటి చైర్మన్ నర్సింహులు, జిల్లా వ్యవసాయాధికారి చంద్రకళ, హార్టికల్చర్ ఆఫీసర్ శ్రీధర్, సంబంధిత అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు..

## 9 రోజుల్లో..! 9 వేలకోట్లు రైతు భరోసా జమ..

గత ప్రభుత్వం నిర్వాకం రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ మీద దెబ్బపడిందని, తమ ప్రభుత్వం ఒక్కొక్కటిగా సరిదిద్దుకుంటూ..ముందుకు వెళ్తున్నామని ముఖ్యమంత్రి ప్రస్తావించారు.. ఎన్ని ఇబ్బందులు ఎదురైనా..! రైతులకు 9 రోజుల్లో 9 వేల కోట్లు రైతు భరోసా అందించేందుకు ఇక్కడికి వచ్చామన్నారు.. రైతు బాగుంటేనే రాజ్యం బాగుంటుందదని, 18 నెలల్లోనే రైతుల కోసం లక్ష కోట్లు ఖర్చు పెట్టిన ప్రభుత్వం, ప్రజా ప్రభుత్వం అంటూ కొనియాడారు.. ఏ గ్రామంలో నైనా సవాల్ విసురుదాం.. గ్రామ సభలు పెడదాం, గ్రామాల్లో చర్చ పెడదామన్నారు. రైతులు ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి నుంచి ఆత్మ గౌరవంతో బ్రతికే పరిస్థితి కల్పించామని అన్నారు.. సరిదిద్దు కోవడానికి కొంత సమయాన్ని ఇవ్వరా.. ? అంటూ సీఎం ప్రశ్నించారు..

**పేదల కోసం సన్నవడ్లను పండించేందుకు.. రైతుకు బోనస్ సదుపాయం..**

**పేదలకు సన్న బియ్యం పంపిణీ కోసం, రైతులను సన్నవడ్లు పండించేందుకు ప్రోత్సహించామని, ప్రోత్సాహకంగా సన్న వడ్లకు క్వింటా ఒక్కంటికి రూ.500 బోనస్ ప్రకటించి రాష్ట్రంలో 60 శాతం సన్నవడ్లు పండించేలా ప్రోత్సహించామని..! రైతు సోదరులు సన్న వడ్లు పండించడం వల్లే ఇవాళ పేదలకు సన్నంబియ్యం అందించ గలుగుతున్నామని, వరి పండించడంలో తెలంగాణ దేశంలోనే ప్రథమ స్థానంలో నిలిచిందని ముఖ్యమంత్రి గర్వంగా తెలిపారు..నేడు రైతుల కళ్లల్లో ఆనందం చూస్తున్నామని.. తెలంగాణ ముఖ్యమంత్రిగా నాకు ఇంతకంటే ఇంకేం కావాలి అన్నారు..**

# అరెస్ట్ చేస్తే చేసుకోండి : కేటీఆర్


**హైదరాబాద్ పెన్ పవర్:** ఫార్ములా ఈ రేసు కేసులో ఏసీబీ విచారణకు హాజరయ్యి బయటకు వచ్చిన బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. అడిగిన ప్రతి ప్రశ్నకు సమాధానం చెప్పానని.. నా వైపు నుంచి ఒక్క రూపాయి కూడా ఎక్కడికి పోలేదని వివరణ ఇచ్చినట్లు వెల్లడించారాయన. నన్ను అరెస్ట్ చేయాలనుకుంటే చేసుకోండి అంటూ ఏసీబీ అధికారులకే చెప్పానంటూ చెప్పుకొచ్చారాయన. అరెస్ట్ చేసుకోండి.. జైల్లో పెట్టుకోండి.. నేను భయపడను అని విచారణలో ఏసీబీ అధికారులకే చెప్పానంటూ మీడియా ఎదుట మాట్లాడారు. కేసులకు భయపడను.. జైల్లో పెట్టినా భయపడను అంటూ చెప్పుకొచ్చారాయన. విచారణకు మళ్లీ పిలిస్తే వస్తానని.. ఫార్ములా ఈ రేసు కేసు విచారణకు సహకరిస్తానంటూ వెల్లడించారు కేటీఆర్.

ఫార్ములా ఈ రేసు కేసు అనేది లొట్టపీసు కేసు..

మళ్లీ మళ్లీ అంటా ఇది లొట్టపీసు కేసు అంటూ కామెంట్స్ చేశారు కేటీఆర్. జైల్లో పెట్టాలనుకుంటే ఓ 15 రోజులు పెడతారేమో.. అంతకు మించి ఏమీ చేయలేరంటూ కాంగ్రెస్ పార్టీ టార్గెట్ గా మాట్లాడారు కేటీఆర్.



- దుండిగల్ రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ, మొక్కుబడి చర్యలు..
- రెవెన్యూ అధికారులు అక్రమార్కులకు సహకరించే ధోరణితో చర్యల జాప్యం..
- హైకోర్టు నుండి కబ్జాదారులకు అనుకూలంగా ఆర్డర్ వచ్చేవరకు రెవెన్యూ కాలయాపన..
- వెంటనే చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ మను చౌదరికి ఆకుల సతీష్ ఫిర్యాదు..
- బాచుపల్లి సర్వే నెం.283 పత్తికుంట చెరువు కబ్జాపై ప్రజావాణిలో ఫిర్యాదు..



CASE DETAILS

| PRIMARY DETAILS | | | |
|---|---|---|---|
| Main Number | WP 15550/2025 | SR Number | WPSR 22816/2025 |
| CNR No. | HBHC010308412025 | | |
| Petitioner | Manne Satyanarayana | Respondent | The State of Telangana |
| Petitioner | S SRIDHAR | Respondent | GP FOR REVENUE |
| Case Category | NON-SERVICE | District | MEDCHAL-MALKAJGIRI |
| Filing Date | 09/06/2025 | Registration Date | 09/06/2025 |
| Listing Date | 10/06/2025 | Case Status | DISPOSED |
| Disposal Date | 10-06-2025 | Disposal Type | DISPOSED OF NO COSTS |
| Purpose | ADMISSION (REVENUE) | | |
| Hon'ble Judges | The Honourable Sri Justice C.V. BHASKAR REDDY | | |
| Category | | | |
| Category | WP | Sub Category | REVENUE |
| Sub Sub Category | NOT TO INTERFERE WITH PEACEFUL POSSESSION | | |

IA DETAILS

| IA Number | Filing Date | Advocate Name | Misc.Paper Type | Status | Prayer | Order Date | Order |
|---|---|---|---|---|---|---|---|

హైకోర్టును ఆశ్రయించిన మన్యం సత్యనారాయణ.. ఆర్డర్ ఇంకా రాలేదు..

మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ ప్రజావాణిలో ఆకుల సతీష్ ఫిర్యాదు..




# బౌరంపేట్ సర్వే నెం. 166 కబ్జాపై...
# ప్రజావాణిలో ఫిర్యాదు

## ప్రభుత్వ భూముల కబ్జాలపై చర్యలు తీసుకోవాలని ఆకుల సతీష్ డిమాండ్..

బౌరంపేట్ సర్వే నెం.166 ప్రభుత్వ భూమిలో గెస్ట్‌హౌస్ నిర్మాణం..




**మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, జూన్ 16:** ప్రభుత్వ భూమికబ్జాలో అక్రమార్కులకు అనుకూలంగా వ్యవహరిస్తూ, చర్యలు తీసుకోకుండా, కాలయాపన చేస్తున్న దుండిగల్ తహశీల్దార్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ నిర్లక్ష్యంపై ఆకుల సతీష్ ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు.. దుండిగల్ గండిమైసమ్మ మండలం, బౌరంపేట్ గ్రామ శివారు సర్వే నెంబర్ 166/15 లో 04-08 ఎకరాల లావణ్య పట్టా భూమి బొద్దుల లక్ష్మయ్య, నరేష్, మహేష్ అనే వ్యక్తులకి ప్రభుత్వం కేటాయించింది.. ఈ సర్వే నెంబర్‌లోనే మన్యం సత్యనారాయణ అనే వ్యక్తి రెవెన్యూ ఎన్‌వోసి లేకుండానే, ప్రభుత్వ భూమిలో గెస్ట్‌హౌస్ నిర్మాణం చేపట్టారు.. ఈ విషయంపై ఆకుల సతీష్ దుండిగల్ మండలం రెవెన్యూ అధికారులకు, పలుమార్లు ఫిర్యాదు చేసినా ప్రయోజనం శూన్యం.. తూ తూ మంత్రంగా రెవెన్యూ అధికారులు కూల్చివేతలు, అక్రమార్కులకు సహకరించే విధంగా ఉన్నాయని సతీష్ ఆరోపించారు..



గేటుకు సీల్ వేసిన 2021 నాటి.. ఫైల్‌ఫోటో..

### హైకోర్టు ఆర్డర్ తెచ్చుకోవడానికి.. రెవెన్యూ చర్యల జాప్యం..

ప్రభుత్వ భూముల కబ్జాలపై దుండిగల్ రెవెన్యూ అధికారుల తీరు పలు విమర్శలకు దారితీస్తుంది..బౌరంపేట్ సర్వే నెంబర్ 166 ప్రభుత్వ భూమిలో అక్రమంగా నిర్మించిన గెస్ట్‌హౌస్ నిర్మాణానికి, హైకోర్టు నుంచి ఆర్డర్ తెచ్చుకోవడానికి, దుండిగల్ తహశీల్దార్ మతీన్, ఆర్ఐ రవికుమార్ కావాలనే గెస్ట్‌హౌస్‌పై చర్యలు జాప్యం చేస్తున్నారని ఆకుల సతీష్ ప్రజావాణి ఫిర్యాదులో పేర్కొంటూ, కలెక్టర్ మను చౌదరికి కబ్జాను వివరించారు.. గెస్ట్‌హౌస్ ఆక్రమ నిర్మాణ దారులకు అనుకూలంగా తీర్పు వచ్చేవరకు చర్యలు తీసుకోకుండా, ఆలస్యం చేస్తున్న ఎమ్మార్వో, రెవెన్యూ ఇన్‌స్పెకర్‌పై చర్యలు తీసుకోవాలని సతీష్ కలెక్టర్ మను చౌదరిని కోరారు..



GOVERNMENT OF TELANGANA
REVENUE DEPARTMENT

No.B/ 565 /2020 Dated:- 01 .06.2021.

NOTICE U/S 23 OF THE A.P. WATER AND LAND AND TREES ACT, 2002 AND AP (TA) IRRIGATION ACT, 1357 FASLI

Sub:- Land Protection- HRC S.R.No.2587/2020 -Medchal-Malkajgiri District - Bachupally Mandal - Bachupally Village - Petition filed by Smt. P. Sujatha, Corporator Division 15, MC of Nizampet- Encroachments in Pathi kunta in Sy.No.283- Notices issued - Reg.

Ref:- 1. Hon'ble TSHRC orders in Case No- 2587/2020, 17.11.2021.

2. District Collector, Medchal-Malkajgiri, District, LP/2001/2020, dated: 15.04.2021.

@@@


Attention is drawn to the references cited, wherein the Hon'ble T.S. Human Rights Commission in case No-2587/2020, dated: 17.11.2020 has passed orders with the following directions:

*"In the circumstances the District Collector, Medchal-Malkajgiri District with the assistance of his/her subordinates including Survey officials and the Municipal Commissioner of Nizampet Municipal corporation, shall get the total pathikunta cheruvu measured in reference to the revenue record and ascertain and fix the FTL of the said Cheruvu and immediately take legal steps to see that the FTL of Cheruvu shall be preserved/ restored and send report to the Commission by 17.12.2020."*

In this regard it is informed that as per the Revenue Records, the land in Sy.No.283 to an extent of Ac 13-23 gts is classified as Shikham Sarkari in the name of Shikam Patthi Kunta. As such the joint inspection of Pathi Kunta has been conducted on 10.12.2020 along with the Mandal Surveyor, Irrigation and Municipal Officials and as per the FTL points shown by the Irrigation Officials it is noticed that you have constructed an unauthorized structure to an extent of ____________, which falls in FTL area of Papaikunta Bachupally Village, Bachupally Mandal.

In view of the above circumstances, you are hereby directed to remove the above said illegal construction in the FTL/Buffer zone of Patti Kunta of Bachupally Village within (07) days from the date of receipt of this Notice or else necessary action will be initiated by the under signed U/s 23 of the A.P. Water and Land and Trees Act, 2002 and appropriate sections of AP (TA) Irrigation Act, 1357 Fasli.

Tahsildar
Bachupally Mandal



బాచుపల్లి పత్తికుంటలో నిర్మాణాలను 2021లో అధికారుల సమక్షంలో సిజ్ చేస్తున్న.. ఫైల్‌ఫోటో..

## నిజాంపేట్ కార్పోరేషన్ బాచుపల్లిలోనూ..

నిజాంపేట్ కార్పోరేషన్ పరిధి బాచుపల్లి సర్వే నెంబర్ 283లో పత్తికుంట చెరువు ఎఫ్టిఎల్ స్థలాన్ని సప్తపది ఫంక్షన్ హాల్, ఎస్సార్ కాలేజ్ భవనాలు ఆక్రమించుకొని నిర్మించడమే గాక, చెరువులో రోడ్డు వేయడంపై సతీష్ ఫిర్యాదు చేశారు.. 2021 లో సప్తపది ఫంక్షన్ హాల్‌ని రెవెన్యూ, ఇరిగేషన్, పోలీస్ అధికారుల సమక్షంలో సీజ్ చేసినప్పటికీ..! అక్రమార్కులు అక్రమంగా సీజ్ తొలగించినా, నేటికీ చర్యలు తీసుకోకపోవడంపై కలెక్టర్ మను చౌదరి దృష్టికి తీసుకురావడం జరిగిందని అన్నారు.. ఒక వైపు బౌరంపేట్ సర్వే నెం.166/15 లావణ్య పట్టా భూమి..! మరోవైపు బాచుపల్లి సర్వే నెంబర్ 283 పత్తికుంట చెరువు ఆక్రమణపై పూర్తి ఆధారాలతో ప్రజావాణిలో కలెక్టర్‌కి ఫిర్యాదు చేసినట్లు ఆఉకుల సతీష్ పేర్కొన్నారు.. ఈ కార్యక్రమంలో అరుణ్ రావు ,చందు, పూర్ణచందర్రావు తదితరులు పాల్గొన్నారు..

### గెస్ట్‌హౌస్ తొలగించి ప్రభుత్వ భూమిని స్వాధీన పరచుకోవాలి..

ప్రభుత్వం కేటాయించిన, లావణ్య పట్టాదారులు కూడా కాదు..! ఏ సంబంధం లేని మన్యం సత్యనారాయణ అనే వ్యక్తి లావణ్య పట్టా భూమిలో చేపట్టిన అక్రమ నిర్మాణాలపై, రెవెన్యూ చర్యలు తీసుకోకపోవడం ఏమిటని సతీష్ ప్రశ్నించారు.. ప్రభుత్వ భూమిలో నిర్మాణానికి సత్యనారాయణ కోర్టుకు వెళ్లడం ఎంటి..? రెవెన్యూ అధికారులు, కబ్జాదారులకు సహకరించే ధోరణితో, హైకోర్టు ఆర్డర్ వచ్చేవరకు చర్యలు జాప్యం చేయడం ఏంటని సతీష్ ప్రశ్నించారు.. ప్రశ్నించిన వారికి తహశీల్దార్, ఆర్ఐ హైకోర్టు ఆర్డర్ ఉందని, జీ9 పట్టా ఉందని బుకాయింపు ఎవరి లాభాపేక్ష కోసం..? తక్షణమే సంబంధిత లావణ్య పట్టా భూమిని ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని ప్రజావాణిలో కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరికి ఆకుల సతీష్ ఫిర్యాదు చేశారు..

# అర్జీల పరిష్కారంలో.. ప్రజలకు నమ్మకం కలిగించాలి..

## ప్రజావాణి ఫిర్యాదులపై మేడ్చల్ మల్కాజిగిరి కలెక్టర్ మను చౌదరి..



మేడ్చల్ జిల్లా కలెక్టర్ మను చౌదరి..



అర్జిదారులతో మాట్లాడుతున్న కలెక్టర్, మను..

- అదనపు కలెక్టర్‌లతో కలిసి కలెక్టర్ మను చౌదరి ప్రజావాణి దరఖాస్తుల స్వీకరణ..
- సోమవారం 86 దరఖాస్తులు స్వీకరించిన అధికారులు..
- స్వీకరించిన అర్జీలని సత్వరమే పరిష్కరించి, ప్రజలకు ప్రజావాణిపై నమ్మకం కలిగించాలి..



**మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, జూన్ 16:** ప్రజావాణిలో స్వీకరించిన ధరఖాస్తులను సంబంధిత శాఖల అధికారలకు అందజేస్తూ జాప్యం లేకుండా సత్వరమే అర్జీలను పరిశీలించి పరిష్కారం చూపాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి అధికారులను ఆదేశించారు.. సోమవారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి అదనపు కలెక్టర్‌లు రాధికగుప్తా, విజయేందర్ రెడ్డి, డిఆర్ఓ హరిప్రియలతో కలిసి కలెక్టర్ (86) దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మను మాట్లాడుతూ ఎంతో వ్యయ, ప్రయాసలను ఓర్చుకుని, సమస్యలను పరిష్కరిస్తామనే నమ్మకంతో ప్రజలు మన వద్దకు వస్తారని, వారి నమ్మకాన్ని నిలబెట్టాల్సిన బాధ్యత మనందరిపై ఉన్నదని అన్నారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని దరఖాస్తుల పరిశీలనలో ఏలాంటి జాప్యం ఉండకూడదని కలెక్టర్ అన్నారు.. అదేవిధంగా తిరస్కరించే ధరఖాస్తుల గురించి అర్జీదారులకు ఎందుకు తిరస్కరిస్తున్నామనే విషయాన్ని తప్పనిసరి తెలియజేయాలని అధికారులకు సూచించారు.. స్వీకరించిన దరఖాస్తులపై తీసుకున్న చర్యల వివరాలను ఆన్‌లైన్‌లో ఎప్పటికప్పుడు నమోదు చేయాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ సూచించారు.. ఈ కార్యక్రమంలో లా ఆఫీసర్ చంద్రావతి, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు..



# లంచం తీసుకుంటూ ఏసీబీకి అడ్డంగా దొరికిన ములుగు డీఈవో

**హైదరాబాద్ పెన్ పవర్:** తెలంగాణ వ్యాప్తంగా అవినీతి అధికారులపై ఏసీబీ ఉక్కు మోపుతోంది. ప్రజల అవసరాలను ఆసరా చేసుకుని ప్రభుత్వ అధికారులు లంచం తీసుకుంటున్నట్లు సమాచారం వస్తే వెంటనే అక్కడి వాలిపోయి.. అవినీతి అధికారుల భరతం పడుతోంది ఏసీబీ. ప్రజల్లో చైతన్యం వస్తుండడంతో అవినీతికి అలవాటు పడ్డ ఆఫీసర్ల పని పట్టేందుకు పలువురు ఏసీబీని ఆశ్రయిస్తున్నారు. దీంతో ఏసీబీ ఆఫీసర్లు సైతం మెరుపు దాడులు నిర్వహిస్తూ అక్రమార్కుల ఆటకట్టిస్తున్నారు

జూన్ 16న లంచం తీసుకుంటుండగా ములుగు జిల్లా డీఈవో, జూనియర్ అసిస్టెంట్ ను అడ్డంగా పట్టుకుంది ఏసీబీ. సిక్ లీవ్ నుంచి రిపోర్ట్ చేసిన ఉపాధ్యాయునికి పోస్టింగ్ ఇచ్చేందుకు 20వేల లంచం డిమాండ్ చేశారు డీఈవో,జూనియర్ అసిస్టెంట్. దీంతో బాధిత ఉపాధ్యాయుడు ఏసీబీని ఆశ్రయించాడు. ఇవాళ ఉపాధ్యాయుడి నుంచి డీఈవో ఫణిని రూ. 15000, జూనియర్ అసిస్టెంట్ దిలీప్ రూ.5 వేలు లంచం తీసుకుంటుండగా ఏసీబీ రెడ్ హ్యాండెడ్ గా పట్టుకుంది. డీఈవో ఫణిని, జూనియర్ అసిస్టెంట్ దిలీప్ ను అరెస్ట్ చేశారు అధికారులు. డీఈవో కార్యాలయంలో అధికారులు సోదాలు కొనసాగుతున్నాయి.




పని కావాలంటే చేయి తడపాల్సిందే..!

భూమి రిజిస్ట్రేషన్ చేయాలన్నా, పూర్తయిన పనులకు బిల్లులు మంజూరు చేయాలన్నా, ఇతర పనులకు విరివిగా లంచాలను డిమాండ్? చేస్తున్నారు. రెవెన్యూ, వైద్య, విద్య, లేబర్, రవాణా, ఇరిగేషన్, దేవాదాయం ఇలా పలు శాఖల్లో అవినీతికి పాల్పడుతున్న అధికారులు పట్టుబడ్డారు. మరికొన్ని శాఖల్లో ఆమ్యామ్యాలకు అలవాటు పడ్డ అధికారులు మధ్యవర్తులను నియమించుకుని మరీ లంచం పుచ్చుకుంటున్నారు. ప్రభుత్వ కార్యాలయంలో పారదర్శకంగా చేయాల్సిన పనికి ఎవరైనా లంచం అడిగితే నిర్భయంగా ఏసీబీకి సమాచారం ఇవ్వండి.

## భారతీయ యువజన కాంగ్రెస్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శిగా పాలపర్తి విజేష్ రాజ్...




**హైదరాబాద్ పెన్ పవర్::**భారతీయ యువజన కాంగ్రెస్ పాలపర్తి విజేష్ రాజ్‌ను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శిగా నియమించింది.రాష్ట్ర యువతలో చైతన్యం నింపేలా, పార్టీ పట్ల ఉన్న నిబద్ధతకు గుర్తింపుగా ఈ బాధ్యతలను అప్పగించారు.తన నియామకానికి స్పందిస్తూ విజేష్ రాజ్ భారత జాతీయ కాంగ్రెస్ నాయకత్వానికి తన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.లోకసభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ,రాజ్యసభలో ప్రతిపక్ష నాయకుడు మరియు కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల రెడ్డి, ఏపీసీసీ వ్యవహారాల ఇన్‌చార్జ్ మణికం ఠాగూర్, భారతీయ యువజన కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జ్ కృష్ణ అల్లవారు, యువజన కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు ఉదయ్ భాను చిబ్, వై ఐ కె బి జాతీయ సమన్వయకర్త నిగమ్ భండారి,యువజన కాంగ్రెస్ జాతీయ కార్యదర్శి మరియు ఏపీ యువజన కాంగ్రెస్ ఇన్‌చార్జ్ మమత నాగిరెడ్డి,రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు లక్కరాజు రామారావు, నిఖిత రావు లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. వై ఐ కె బి ప్రారంభ దశ నుంచే తనను ప్రోత్సహించిన భారతీయ యువజన కాంగ్రెస్ జాతీయ నేతల మద్దతే ఈరోజు తన నియామకానికి కారణమైందని పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని రాష్ట్ర యువత ఆవేదనలకు వేదికగా మార్చేందుకు, పార్టీ విజయానికి తోడ్పడేందుకు ఉపయోగించుకుంటానని విజేష్ రాజ్ పేర్కొన్నారు.

## జిల్లా ఎస్పీని మర్యాదపూర్వకంగా కలిసిన నూతన ఎక్సైజ్ సూపరింటెండెంట్ షేక్ అయేషా బేగం..



**హైదరాబాద్ పెన్ పవర్:::**ప్రకాశం జిల్లా నూతన ఎక్సైజ్ సూపరింటెండెంట్ గా బాధ్యతలు స్వీకరించిన షేక్ ఆయేషా బేగం సోమవారం జిల్లా ఎస్పీ ఏ.ఆర్ దామోదర్ ఐపీఎస్ ను మర్యాదపూర్వకంగా కలిశారు.ఎక్సైజ్ సూపరింటెండెంట్ గా బాధ్యతలు స్వీకరించిన ఆమెకు ఎస్పీ శుభాకాంక్షలు తెలియజేశారు.ఎక్సైజ్ శాఖకు సంబంధించిన పలు విషయాలపై చర్చించారు.షేక్ ఆయేషా బేగం నెల్లూరు జిల్లా ఏపీఎస్‌బీసీఎల్ లో విధులు నిర్వహిస్తూ ప్రకాశం జిల్లాకు బదిలీ పై వచ్చారు.

# మేము అంగన్వాడి కార్మికులా, ప్రభుత్వ ఉద్యోగులా....

- వర్కర్స్ హెల్పర్స్ కు తల్లికి వందనం లేదా, ఇదెక్కడి అన్యాయం....
- ప్రభుత్వ ఉద్యోగులైతే తక్షణమే ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించండి.....
- లేదంటే అన్ని ప్రభుత్వ సంక్షేమ పథకాలు అంగన్వాడి వర్కర్స్ హెల్పర్స్ కు వర్తింపచేయాలి...
- అంగన్వాడి వర్కర్స్ హెల్పర్స్ యూనియన్ డిమాండ్.




**హైదరాబాద్ పెన్ పవర్:**అంగన్వాడి వర్కర్స్ హెల్పర్స్ కు తల్లికి వందనం లేదా అని,ఇదెక్కడి అన్యాయమని, ప్రభుత్వ ఉద్యోగులైతే తక్షణమే ఉద్యోగులు గుర్తించాలని, లేదంటే అన్ని ప్రభుత్వ సంక్షేమ పథకాలు అంగన్వాడి వర్కర్స్ హెల్పర్స్ కు వర్తింపచెయ్యాలని అంగన్వాడి వర్కర్స్ హెల్పర్స్ యూనియన్ డిమాండ్ చేశారు. అంగన్వాడి వర్కర్స్ హెల్పర్స్ కు తల్లికి వందనం సంక్షేమ పథకాలు అమలు చేయాలని సిఐటియు మండల కార్యదర్శి బి రాముడు అధ్యక్షతన ఎమ్మిగనూరు ఐసీడీఎస్ అంగన్వాడి వర్కర్స్ హెల్పర్స్ యూనియన్ జిల్లా సహాయ కార్యదర్శి బి గోవర్ధనమ్మ అర్బన్ కార్యదర్శి నాగలక్ష్మి ఆధ్వర్యంలో ప్రాజెక్టు పరిధిలోని అంగన్వాడి వర్కర్స్ హెల్పర్స్ 300 మంది పాల్గొని సోమప్ప సర్కిల్ మీదుగా మండల తహశీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ చేపట్టి ఎమ్మిగనూరు పట్టణంలోని స్థానిక మండల తహశీల్దార్ ముందు సోమవారం ధర్నా కార్యక్రమం చేపట్టారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతి పత్రంను అందజేశారు. ఈ సందర్భంగా అంగన్వాడి వర్కర్స్ హెల్పర్స్ యూనియన్ జిల్లా సహాయ కార్యదర్శి బి గోవర్ధనమ్మ, అర్బన్ కార్యదర్శి నాగలక్ష్మి, సిఐటియు మండల కార్యదర్శి బి రాముడు మాట్లాడుతూ అంగన్వాడి కార్మికులకు కేవలం 11,500 వేతనం వస్తున్నాయని హెల్పర్స్ కు కేవలం 7000 రూపాయలు వస్తున్నాయని,వీరిని గత ప్రభుత్వం ఆన్లైన్లో సాఫ్ట్వేర్ లో ప్రభుత్వ ఉద్యోగులుగా ఫీడింగ్ చేసి నేడు ఎటువంటి సంక్షేమ పథకాలు రాకుండా గత ప్రభుత్వం ప్రస్తుత ప్రభుత్వం అంగన్వాడి కార్మికులను ఇబ్బంది పెడుతున్నారని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం కూటమి ప్రభుత్వం నిబంధనలు ప్రకారం 12 వేల రూపాయల పైన ఉంటే సంక్షేమ పథకాలు తల్లికి వందనం రేషన్ కార్డులు వర్తించవని సాక్షాత్తు సీఎం ఆదేశాలు ఉన్నప్పటికీ, మన ప్రభుత్వ యంత్రాంగం అంగన్వాడీ కార్మికుల వేతనాలు కనబడవా అని ప్రశ్నించారు.వీరిని ఉద్దేశపూర్వకంగా సంక్షేమ పథకాలు రాకుండా ప్రభుత్వ యంత్రాంగం శ్రామిక మహిళలను ఇబ్బంది పెడుతున్నారని ఆరోపించారు సంబంధిత మంత్రులు తక్షణమే అంగన్వాడి వర్కర్స్,హెల్పర్ లకు తల్లికి వందనం సంక్షేమ పథకాలు రేషన్ కార్డ్స్ ఇంటి పట్టాలు పెన్షన్స్ తదితర పథకాలను వర్కర్స్ కు హెల్పర్స్ కు వర్తింపజేయునట్లు మంత్రులు సీఎం గారు ఆదేశాలు జారీ చేయాలని అంగన్వాడీ యూనియన్ నాయకులు డిమాండ్ చేశారు. పని ప్రారంభించే అంగన్వాడి ఆప్లను రద్దు చేయాలని, అన్ని యాపులు కలిపి ఒకే యాప్ చేయాలని,అలాగే మే నెల పెండింగ్ వేతనాలు మంజూరు చేయాలని, పనిచేయని సెల్ ఫోన్ లను మార్పు చేసి, నాణ్యమైన సెల్ ఫోన్లు ఇవ్వాలని అంగన్వాడి వర్కర్స్ హెల్పర్స్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. న్యాయమైన సమస్యల పట్ల పరిష్కారం నిర్లక్ష్యం చేస్తే అంగన్వాడి వర్కర్స్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ యూనియన్ నాయకులు బి నీరజ,తులసి,లక్ష్మీదేవి,మల్లేశ్వరి,గ్రేసమ్మ,అక్తర్ భాను చిట్టెమ్మ,రామలింగమ్మ, యు ఎం నాగలక్ష్మి, షమీం, నాగేశ్వరమ్మ,జయమ్మ, సిఐటియు నాయకులు ఎం రాజు, యు రమేష్ తదితరులు పాల్గొన్నారు

# పిల్లలు బడిలో ఉండాలి పనిలో కాదు...




**కె.భవ్య, జూనియర్ సివిల్ జడ్జి.**

**హైదరాబాద్ పెన్ పవర్:**బడి ఈడూ పిల్లలు పనిలో ఉండకూడదని బడిలో ఉండాలని జూనియర్ సివిల్ జడ్జి కె.భవ్య అన్నారు. సోమవారం ఉదయం కోదాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో బాలకార్మిక నిర్మూలన అనే అంశంపై నిర్వహించిన న్యాయ అవగాహన సదస్సులో ఆమె మాట్లాతూ

పిల్లల రక్షణకు ప్రభుత్వాలు అనేక చట్టాలు తెచ్చాయని అందులో బాలకార్మిక వ్యవస్థ నిర్మూలన చట్టం ఒకటన్నారు.పిల్లలను పనిలో పెట్టుకుంటే యాజమానులపై చట్టపరమైన చర్యలు ఉంటాయని,పిల్లలను పనిలో పెట్టుకున్నవారికి లేబర్ అధికారులు జరిమానాలు విధిస్తారన్నారు.పిల్లలు ఏదైనా ప్రమాదంలో వుండే 1098 హెల్ప్ లైన్ నెంబర్ కు కాల్ చేయాలన్నారు.పిల్లలు సెల్ ఫోన్స్ కు దూరంగా ఉండాలి,వాటికి బానిసలు కావద్దాన్నారు.తరగతి గదిలో పాఠాలు వింటూ,మీ సీనియర్స్ ను,మంచి ఉన్నతస్థాయి ఉద్యోగులను చూసి,ఉపాధ్యాయులు చెప్పే విషయాల ద్వారా ఉన్నత లక్ష్యాలు నిర్దేశించుకొని ముందుకు వెళ్లాలని ఆమె కోరారు. పొక్సో చట్టం, బాలకార్మిక నిర్మూలన చట్టం,బాల్య వివాహాల నియంత్రణ చట్టం,విద్యా హక్కు చట్టం,బాలల హక్కుల రక్షణ చట్టాలు అనేకం ఉన్నాయని,మీరు చట్టపరిధిలో చట్టాలకు లోబడి నడుచుకుంటే భవిష్యత్ బాగుంటుందన్నారు.

బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు ఉయ్యాల నర్సయ్య అధ్యక్షతన జరిగిన ఈ లీగల్ అవేర్ నెస్ పోగ్రాం లో సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ %జు౧%. సత్యనారాయణ, అడిషనల్ పి.పి.సిలివేరు వెంకటేశ్వర్లు,అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ శేషారత్నం,హైస్కూలు ఇంచార్జీ హెడ్ మాస్టర్ డి. మార్కండేయులు, న్యాయవాదులు గట్ల నర్సింహారావు, హేమలత, మంద వెంకటేశ్వర్లు, సెగ్గెం. వెంకటాచలం,దొడ్డ శ్రీధర్,మండల లీగల్ సర్వీస్ సిబ్బంది,పారా లీగల్ వాలంటీర్లు,ఉపాధ్యాయులు బడుగుల సైదులు,ఖాజామియా,ఎం.బ్రహ్మం, విధ్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన గ్రామాలలో విద్యాభివృద్ధి జరగాలి....

**212 బెటాలియన్ ఆధ్వర్యంలో ఆదివాసి ప్రజలకు చేయూత.**



**హైదరాబాద్ పెన్ పవర్:**గిరిజన ప్రజలు విద్యను అభ్యసించి సమాజంలో జరుగుతున్న మార్పులను గుర్తించి ఆర్థికంగా సామాజికంగా అభివృద్ధి చెందాలని 212 బెటాలియన్ కమాండెంట్ దీపక్ కుమార్ కోరారు. సోమవారం సివిక్ యాక్షన్ ప్రోగ్రాం కింద పలు గిరిజన గ్రామాలకు దుప్పట్లు చీరలు టెలివిజన్ రేడియోలతో పాటు వాటర్ ట్యాంకులను 2012 బెటాలియన్ ఆధ్వర్యంలో అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారుమూల గిరిజన ప్రజలు పట్టణాలతో అనుసంధానం అవ్వాలని ఆర్థికంగా అభివృద్ధి జరగాలని కోరారు. సిఆర్పిఎఫ్ పోలీసులకు ఆదివాసి ప్రజలకు మధ్యలో ఉన్న అనుమానాలను గుర్తించేస్తూ వారి మధ్య పెంచేందుకు సివిక్ యాక్షన్ ప్రోగ్రాం నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమం ద్వారా ఆదివాసి గ్రామాల అభివృద్ధికి బెటాలియన్ అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బెటాలియన్ ఆఫీసర్స్ మనోజ్ కుమార్ రోహిత్ శుక్ల తదితరులు పాల్గొన్నారు.

## మైనర్ బాలికను పెళ్లి పేరుతో కిడ్నాప్ చేసిన వ్యక్తి అరెస్ట్, రిమాండ్

**హైదరాబాద్ పెన్ పవర్:**అభం, శుభం ఎరుగని మైనర్ బాలికకు మాయమాటలు చెప్పి పెళ్లి చేసుకుంటానని మోసం చేసి శారీరకంగా వాడుకొని కిడ్నాప్ చేసి, రేప్ చేసిన ఓ కీచకుడు జైలు పాలై, ఊచలు లెక్కబెడుతున్న ఉదంతమిది. మంచిర్యాల జిల్లా జన్నారం మండలంలోని ఓ గ్రామానికి చెందిన ఓ మైనర్ బాలికను పెళ్లి చేసుకుంటానని మాయమాటలు చెప్పి కిడ్నాప్ చేసి, రేప్ చేసిన 21ఏళ్ల మోతే అర్జున్ ను అరెస్ట్ చేసి లక్షెటిపేట కోర్టులో హాజరు పరిచినట్లు స్థానిక ఎస్సై గొల్లపల్లి అనూష సోమవారం తెలిపారు. ఓ మహిళ తన పెద్ద కుమార్తె కనబడడం లేదని ఈనెల 1వ తేదీన స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా, మిస్సింగ్ కేసు నమోదు చేసి విచారణ చేశామని ఆమె చెప్పారు.

విచారణ అనంతరం మందపల్లి వాసి అర్జున్ ఆ బాలికకు మాయమాటలు చెప్పి, పెళ్లి చేసుకుంటానని శారీరకంగా వాడుకొని హైదరాబాద్ కు తీసుకెళ్లి కిడ్నాప్ చేసి, రేప్ చేశాడని ఆమె చెప్పారు. అనంతరం అర్జున్ పై కిడ్నాప్, రేప్, పోక్సో పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసి నిందితుని లక్షెట్టిపేట కోర్టులో హాజరుపచ్చుమన్నారు. జడ్జి నిందితునికి 14రోజుల జ్యుడీషియల్ రిమాండ్ విధించగా, అక్కడే ఉన్న జైలుకు తరలించామని ఆమె చెప్పారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ.. మైనర్ బాలికల పట్ల చట్టాలు కఠినంగా ఉన్నాయన్నారు. వారి పట్ల అనుచితంగా వ్యవహరించినా, ప్రేమ పేరుతో వేధించినా బాధితులు నేరుగా పోలీస్ స్టేషన్ లో సంప్రదించాలని సూచించారు. బాధితుల పేర్లు, వివరాలు గోప్యంగా ఉంచి, నిందితులను కఠినంగా శిక్షించనున్నట్లు చెప్పారు.

# అమాయక రైతులను మోసం చేస్తూ నకిలీ విత్తనాల ను విక్రయించే వారిపై ఉక్కుపాదం మోపాలి.

- **అధిక వర్షాలు సంభవించినపుడు లోతట్టు ప్రాంత ప్రజలను అప్రమత్తం చేస్తూ ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలి.**
- **నెలవారీ నేర సమీక్షా సమావేశంలో జిల్లా ఎస్పీ రోహిత్ రాజు.**



**హైదరాబాద్ పెన్ పవర్:**జిల్లా ఎస్పీ రోహిత్ రాజు జిల్లా ఎస్పీ కార్యాలయ లోని కాన్ఫరెన్స్ హాలు నందు జిల్లా పోలీస్ అధికారుల తో నెలవారీ నేర సమీక్షా సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సమావేశంలో పాల్గొన్న పోలీస్ అధికారులతో ఎస్పీ మాట్లాడుతూ ప్రతీ కేసులో 'క్వాలిటీ ఆఫ్ ఇన్వెస్టిగేషన్' ద్వారా నేరస్తులకు శిక్షపడే విధంగా చేసి బాధితులకు న్యాయం చేకూర్చాలని సూచించారు.పెట్రోలింగ్,బ్లూ కోల్ట్స్ వాహనాలతో అధికారులు,సిబ్బంది ఎల్లప్పుడూ రోడ్ల పై తిరుగుతూ ప్రజలకు అందుబాటు లో ఉండాలని సూచించారు. గంజాయి వంటి మత్తు పదార్థాలు, మట్కా, జూదం లాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు.జిల్లా వ్యాప్తంగా హాట్ స్పాట్స్ ను గుర్తించి గంజాయిని రవాణా చేసే వ్యక్తులతో పాటు గంజాయిని సేవించే వారిపై కూడా కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు.జిల్లాలోని ప్రతి పోలీస్ స్టేషన్ పరిధి లోని అన్ని ప్రదేశాలలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకునే విధంగా చర్యలు చేపట్టాలని తెలిపారు. సీసీ కెమెరాల ప్రాముఖ్యత గురించి ప్రజలలో అవగాహన కల్పించి తమ తమ నివాస ప్రాంతాల్లో మరియు వ్యాపార సముదాయాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకునేలా చేయాలని తెలిపారు.ప్రాపర్టీ కేసుల్లో ప్రస్తుతం పోలీసు శాఖ వినియోగిస్తున్న సాంకేతికతను ఉపయోగించి నేరస్తులను పట్టుకుని సొత్తును రికవరీ చేసి భాదితులకు త్వరతగతిన అందేలా చూడాలని తెలిపారు.వర్షాకాలంలో అధిక వర్షాలు సంభవించినపుడు లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేసే విధంగా ముందస్తుగానే ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని సూచించారు.మద్యం సేవించి వాహనాలను నడుపుతూ,ర్యాష్ డ్రైవింగ్ చేస్తూ రోడ్డు ప్రమాదాలకు కారణమయ్యే వారి గురించి నిరంతరం వాహన తనిఖీలు చేపట్టి పట్టుబడిన వారిపై చట్టపరంగా కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. సైబర్ నేరాల బారిన పడకుండా ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని కోరారు.జిల్లా వ్యాప్తంగా సైబర్ నేరాల్లో నగదును కోల్పోయి, భాధితులు వెంటనే స్పందించి ఫిర్యాదు చేసినప్పుడు తక్షణమే స్పందించి వారికి అండగా ఉండాలని సూచించారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రదేశాలను గుర్తించి(బ్లాక్ స్పాట్స్) వాటి నివారణకై సంబంధిత అధికారులతో సమన్వయం పాటిస్తూ ప్రమాద నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు.పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి న్యాయాధికారులతో సమన్వయం పాటిస్తూ బాధితులకు న్యాయం చేకూరేలా పనిచేయాలని తెలిపారు.

ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ నరేందర్,భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ ఐపిఎస్,కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్,పాల్వంచ డిఎస్పీ సతీష్ కుమార్,ఇల్లందు డిఎస్పీ చంద్ర భాను,మణుగూరు డిఎస్పీ రవీందర్ రెడ్డి,డీసీఆర్బీ డిఎస్పీ మల్లయ్య స్వామి మరియు జిల్లాలోని ఇన్స్పెక్టర్స్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# పూర్వ విద్యర్థులు.. కలుసుకున్న వేళ..



**హైదరాబాద్ పెన్ పవర్:**:ప్రకాశం జిల్లా ఒంగోలులోని పీ.వీ.ఆర్ బాలికల ఉన్నత పాఠశాల ఆవరణలో 1980 బ్యాచ్ కి చెందిన పూర్వ విద్యార్థులు ఆత్మీయ మొదటి సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు.ముఖ్య అతిథులుగా పూర్వ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.ఉదయం పాఠశాల ఆవరణలో ఉన్న సరస్వతి విగ్రహాలకు పూలమాలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.తమకు విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులకు పూలుచల్లి ఘనంగా స్వాగతం పలికారు.తమకు పాఠాలు చెప్పిన గురువలను పూర్వ విద్యార్థులు సన్మానించారు.విద్యార్థులు చిన్ననాటి జ్ఞాపకాలని గుర్తు చేసుకుంటూ ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకున్నారు.ఆపదలో ఉన్న తమ స్నేహితులకు సహాయ సహకారాలు అందించాలని తీర్మానించారు. పి.వి. ఆర్ పాఠశాల వంద సంవత్సరాలు పూర్తి అయిాన సందర్భంగా వచ్చే ఏడాది శతాబ్ది ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో పి.వి.ఆర్ బాయ్స్ పాఠశాల మైదానంలో సంక్రాంతి సంబరాలను అందరు కలిసి ఏర్పాటు చేసుకుందామని తిర్మనిచుకున్నమని కన్వీనర్ అరిగ ప్రతాప్ తెలిపారు.అనంతరం సరస్వతి విగ్రహం వద్ద గ్రూప్ ఫోటో తీసుకొని అలరించారు.ఈ కార్యక్రమంలో రిటైర్డ్ హెడ్మాస్టర్ వి ఎస్ ఆర్ మూర్తి,బోడపాటి సుబ్బారావు,బేతంశెట్టి హరిబాబు,గడియారం సుబ్బయ్య శర్మ,ఈదర సురేష్ బాబు,బి.సూర్యప్రకాశ్ రావు,డాక్టర్ నల్లమల్లి సురేష్,కొల్లిపల్లి సురేష్, తాతా బద్రీనాథ్,తాతాప్రసాద్,పబ్బిశెట్టి రవీంద్ర,బొమ్మిసెట్టి రవీంద్ర, చిట్టెం శ్రీనివాసరావు,ధారా శ్రీవల్లి,బయ్యవరపు రాజ్యలక్ష్మి,నందిగామ ఇందుమతిదేవి,జీ.సువర్చల,కె.కళ్యాణి,తదితర బ్యాచ్ ల పూర్వ విద్యార్థిని, విద్యార్థులు,150 మంది ప్రత్యేక ఆకర్షణగా 2025 10%ష్ట్ర% బ్యాచ్ విద్యార్థినులు 20 మంది పాల్గొన్నారు.